# డీఎస్సీ సోషల్ స్కూల్ అసిస్టెంట్ ప్రిపరేషన్ ప్లాన్

స్కూల్ అసిస్టెంట్ సిలబస్‌ను పరిశీలిస్తే చాలా వరకు అంటే సుమారు 80 శాతం సిలబస్ ఎస్‌జీటీకి నిర్ణయించినదే. ఎస్‌జీటీలోని కొన్ని చాప్టర్స్‌ను విభజించి ఎస్ఏలో ఎక్కువ సంఖ్యలో చాప్టర్స్ చేశారు. అయినా కూడా ఎస్‌జీటీ, ఎస్ఏ రెండు పరీక్షలు రాసే అభ్యర్థులు లేరు కాబట్టి ఎస్ఏకు ప్రిపేరయ్యే ప్రతి అభ్యర్థి ఇంతకుముందు ఎస్‌జీటీలో సూచించిన విధంగా సాంఘికశాస్త్రాన్ని చదివితే ఎక్కువ మార్కులను పొందవచ్చు.

సోషల్ స్కూల్ అసిస్టెంట్ పరీక్షల్లోని మొత్తం 80 మార్కులకు 44 మార్కులు సాంఘికశాస్త్రం కంటెంట్‌కు సంబంధించినవే. కాబట్టి అభ్యర్థి జయపజయాలు పూర్తిగా కంటెంట్ మీదనే ఆధారపడి ఉంటాయనడంలో సందేహం లేదు.

## ఎస్ఏ సిలబస్‌పై విశ్లేషణ (ఎస్‌జీటీ సిలబస్‌కి అదనంగా చేర్చినవి)

**జాగ్రఫీ :** అగ్నిపర్వతాలు, భూకంపాలు, ప్రపంచజనాభా : సులభమైన పాఠ్యాంశాలు. వీటిలోను కనీసం 3 ప్రశ్నలు రావచ్చు. వీటి గురించి తెలుసుకోవాలంటే 9వ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం భూగోళశాస్త్రాన్ని చదవాలి.

**హిస్టరీ :** మధ్యయుగ ప్రపంచం, పెట్టుబడిదారి విధానం, పారిశ్రామిక విప్లవం, విప్లవాత్మక ఉద్యమాలు. వీటితో పాటు సామ్రాజ్యవాదం గురించి చదవండి. ఇవి 9వ, 10వ తరగతి పాఠ్యపుస్తకాల్లో ఉంది. వీటిలో నుంచి కనీసం 2 ప్రశ్నలు రావచ్చు.

**సివిక్స్:**

- రాజ్యం – దేశం, జాతీయతలను తెలుసుకోవాలి. మొదటి సంవత్సరం పౌరశాస్త్రాన్ని బాగా చదవండి.
- పౌరసత్వం, పౌరసేవాపత్రం, లోకాయుక్తా, సమాచార హక్కు, ఈ–గవర్నెన్స్‌ల గురించి తెలుసుకోవాలి. దీనికి సంబంధించి కనీసం 2 ప్రశ్నలు రావచ్చు. కరెంట్‌ఎఫైర్స్‌ను రెగ్యులర్‌గా గమనిస్తే వీటిపై పట్టు సాధించవచ్చు. సులభమైన చాప్టర్. ముఖ్యమైంది కూడా.

**ఎకనమిక్స్ :**

- వినియోగం, రాబడి, వ్యయం, ద్రవ్యోల్బణం మొదలైన శ్రద్ధ పెట్టి చదవండి. కనీసం రెండు ప్రశ్నలు వీటి నుంచి రావచ్చు. 10వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం అర్థశాస్త్రాన్ని చదవండి.
- ఎస్‌జీటీ బోధనా పద్ధతులకు 16 మార్కులున్నాయి అంటే 32 ప్రశ్నలు ఇస్తారు. ఈ అంశాలను అప్లికేషన్ ఓరియెంటెడ్‌లో చదివితే బాగా గుర్తుంటాయి.

- ఎస్‌జీటీ సోషల్‌కు చదవాల్సిన పుస్తకాలు : 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, అట్లాస్.

**ఎస్ఏ సోషల్‌కు చదవాల్సిన పుస్తకాలు :** 4వ తరగతి నుంచి ఇంటర్ రెండో సంవత్సరం వరకు ఉన్న (చరిత్ర, భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం, పౌరశాస్త్రం) ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, తెలుగు అకాడమీ పుస్తకాలు, అట్లాస్.

SAKSHI